TG/TEL/25/A3731

నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-321 | పేజీలు:-4 | ఆదివారం 29-11-2026

Hydrabab | Editer name : varudu sujatha | volume:01, | issue:321 | pages:04 | Sunday - 29-10-2026

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వండి



నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 27,2026: వాహనదారులు జీబ్రా క్రాసింగ్ వద్ద ఆగి, వృద్ధులు, విద్యార్థులు మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా రోడ్డు దాటేందుకు సహకరించండి. కాస్త ఓపిక అందరి భద్రతకు బాట వేస్తుంది.

కోవిడ్ లాంటి సంక్షోభమే ఎల్‌నినో

- రాబోయే 8 నెలలు వర్షాలు పడవు
- అందరం కలిసి ఎదుర్కోవాలి - సీఎం రేవంత్ రెడ్డి



కోవిడ్ మహమ్మారి లాంటి సంక్షోభమే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 లో ఎల్‌నినో అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కరువు పరిస్థితుల్లో ప్రజలకు సరిపడా ప్రభుత్వం వద్ద బియ్యం, ఆహార ధాన్యాల నిల్వలున్నాయని, కానీ నీళ్లు లేవని చెప్పారు. ప్రకృతి వల్ల తలెత్తిన ఈ పరిస్థితులను తట్టుకోవడానికి ముఖ్యంగా రైతులను చైతన్యం చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. రాబోయే 8 నెలలు వర్షాలు పడవని, ఈ పరిస్థితులను అందరం కలిసికట్టుగా ఎదుర్కోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇన్వెస్ట్

తెలంగాణలో 17 నుంచి 26కు పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్య

- డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- ఎక్స్ వేదికగా కీలక నిర్ణయాన్ని వెల్లడించిన కేటీఆర్
- బిల్లుకు అనుకూలంగా ఓటు వేయనున్న బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు
- తెలంగాణ లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26కు పెరిగే అవకాశం
- 2051 వరకు రాష్ట్రాల ప్రాతినిధ్య వాటా మారకుండా రక్షణపై హర్షం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేస్తారని బీఆర్ఎస్ - మిగతా 2 లో

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

- జగ్గారెడ్డి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించిన హరీశ్ రావు
- సుమారు 21 ఏళ్ల తర్వాత తొలిసారి ఫ్యామిలీ ఫంక్షన్‌లో కలిసిన నేతలు
- 2004లో హరీశ్ చాంబర్‌లోనే భోజనం చేసేవాళ్లమని గుర్తుచేసుకున్న జగ్గారెడ్డి
- కూతురి పెళ్లికి పిలవలేకపోయా.. కుమారుడి వేడుకకు పిలిచానన్న కాంగ్రెస్ నేత
- తమ భేటీ వెనుక ఎలాంటి రాజకీయాలు, అంతరార్థాలు లేవని స్పష్టీకరణ



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సంగారెడ్డిలోని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి నివాసానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీశ్ రావు విచ్చేశారు. జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి, కోడలు పాలక్ పటేల్ నిర్వహించిన సత్యనారాయణ వ్రతం సందర్భంగా - మిగతా 2 లో

చంద్రబాబు, జగన్ తక్షణమే గళమెత్తాలి

ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ పిలుపు



- లోక్‌సభ స్థానాలను 850కి పెంచే యోచనపై రాహుల్ గాంధీ అభ్యంతరం
- మహిళా రిజర్వేషన్ల అమలుకు ప్రస్తుతమున్న 543 స్థానాలే సరిపోతాయన్న ప్రకటన
- తాజా కులగణన ఆధారంగానే నియోజకవర్గాల ప్రక్రియ చేపట్టాలన్న డిమాండ్
- రాజ్యాంగ విలువల రక్షణకు ముందుకు రావాలని చంద్రబాబు, జగన్‌లకు విజ్ఞప్తి
- దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు కోసం యువత గళం విప్పాలని రాహుల్ పిలుపు

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఆంధ్రప్రదేశ్ - మిగతా 2 లో

హైదరాబాద్‌లో అక్రమ అండాల దందా గుట్టురట్టు

హైదరాబాద్: నగర కేంద్రంగా సాగుతున్న మహిళల అండాల అక్రమ సేకరణ, విక్రయాల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థకు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులను సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సద్గురు హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రతీక్ అనిల్ గగ్లానీ, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజర్షి దేబ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. పోలీసుల విచారణలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను ఏజెంట్ల ద్వారా అండదాతలుగా గుర్తించి హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు వెల్లడైంది. వారికి హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చి అండకణాలను సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేయగా, మరికొందరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

నెలకు రూ.28 కోట్ల ఆదాయం?

సంస్థ దేశవ్యాప్తంగా 43 ఫెర్టిలిటీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ప్రతి నెలా సుమారు 600 సెల్ఫ్ ఎగ్ సైకిళ్లు, 100 అండదాత సైకిళ్లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ కార్యకలాపాల ద్వారా నెలకు రూ.27 కోట్ల నుంచి రూ.28 కోట్ల వరకు ఆదాయం వస్తున్నట్లు పోలీసులు అంచనా వేశారు.

డిజిటల్ ఆధారాలు స్వాధీనం

అరెస్టయిన అధికారుల నుంచి ఐఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు, సంస్థకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు. అండాల



సేకరణ ప్రక్రియలో మరెవరైనా కీలక వ్యక్తులు ఉన్నారా? అనే కోణంలో విచారణ ముమ్మరం చేశారు. ఈ అక్రమ వ్యవహారంలో మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

అధికారాన్ని శాశ్వతంగా చేతుల్లోకి తీసుకునేందుకే.. మోదీ సర్కార్‌పై ఖర్గే నిప్పులు



- డీలిమిటేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు అన్న మల్లికార్జున ఖర్గే
- లోక్‌సభ సీట్ల సంఖ్యను 850కి పెంచడం శాశ్వత అధికారం కోసమేనని ఆరోపణ
- ఎస్సీ, ఎస్టీలకు సీట్ల పెంపుపై బిల్లులో ఎలాంటి స్పష్టతా లేదని విమర్శ
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ విశ్వసనీయతపై ప్రశ్నలు
- ఏప్రిల్‌లో బిల్లు వీగాక విపక్ష పార్టీలను బీజేపీ చీల్చిందని ధ్వజం

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన - మిగతా 2 లో

అమెరికాలో తుపాను బీభత్సం.. వరద తగ్గినా వీడని ప్రమాదం

- అమెరికాలో థ్యాంక్స్‌గివింగ్ తుపాను మిగిల్చిన తీవ్ర నష్టం
- వరద నీరు తగ్గినా పొంచి ఉన్న ప్రమాదాలపై అధికారుల హెచ్చరిక
- న్యూయార్క్‌లో దెబ్బతిన్న భవనాలను తనిఖీ చేయాలని సూచన
- నార్త్ కరోలినా తీరంలో కలుషిత నీటితో ప్రజారోగ్యానికి ముప్పు
- రహదారుల పునరుద్ధరణ, సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం



అమెరికాలో థ్యాంక్స్‌గివింగ్ పండుగ వేళ విరుచుకుపడిన తీవ్ర తుపాను పలు రాష్ట్రాల్లో భారీ నష్టాన్ని మిగిల్చింది. తుపాను తగ్గుముఖం పట్టి వాతావరణం కాస్త మెరుగుపడినప్పటికీ, అది మిగిల్చిన అనర్థాలు - మిగతా 2 లో

నడిచైనా బంగ్లాకు వస్తా.. ఉరిశిక్ష ఉన్నా వెనక్కి తగ్గని షేక్ హసీనా

- బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తున్నట్లు ప్రకటించిన మాజీ ప్రధాని షేక్ హసీనా
- డిసెంబర్ 16న దేశంలో అడుగుపెడతానని వెల్లడి
- మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఉరిశిక్ష
- వస్తే అరెస్ట్ చేసి శిక్ష అమలు చేస్తామన్న బంగ్లాదేశ్ ప్రభుత్వం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ప్రకటన చేశారు. విద్యార్థుల తిరుగుబాటుతో పదవి కోల్పోయి ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమె, డిసెంబర్ 16న తిరిగి తన దేశానికి వెళ్లనున్నట్లు ప్రకటించారు. ఆమెపై బంగ్లాదేశ్‌లో మరణశిక్ష అమలు ఆదేశం ఉన్నప్పటికీ - మిగతా 2 లో

నాలుగు వ్యవస్థలు బలంగా ఉండడం వల్లనే సంక్షోభాలను ఎదుర్కొని నిలబడ్డాం

- రాజమండ్రి కోర్టు, బార్ అసోసియేషన్ చారిత్రక వేడుకల్లో చంద్రబాబు ప్రసంగం
- భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థల పటిష్ఠతపై సీఎం ప్రశంసలు
- కోర్టు కేసుల వేగవంతమైన పరిష్కారానికి లీగల్ ఏఐ స్టాక్
- ప్రత్యామ్నాయ విధానాల ద్వారానే సత్వర న్యాయం సాధ్యమని ఉద్ఘాటన
- అమరావతికి అండగా నిలిచిన హైకోర్టు తీర్పుల ప్రస్తావన
- వచ్చే ఏడాది పోలవరం పూర్తి, గోదావరి పుష్కరాల నిర్వహణ.. న్యాయమూర్తులకు ఆహ్వానం



ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తీవ్ర సంక్షోభాలను ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశంలో నాలుగు ప్రజాస్వామ్య వ్యవస్థలు బలంగా ఉండడం వల్లనే దేశం వాటన్నింటినీ తట్టుకుని స్థిరంగా ముందుకు

ఆగని సేవా సంకల్పం 212 వారాలుగా అన్నదాన మహాయజ్ఞం

నిరుపేదల ఆకలి తీర్చడమే మా ధ్యేయం: కొండా విజయ్ కుమార్





హైదరాబాద్ నవంబర్ 28(నిజం న్యూస్): చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చందానగర్‌లోని గంగారంలో 212వ వారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత 212 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమంలో వందలాది మంది నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిన్నారులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతోనే హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం 500, 1000 వారాలు దాటి నిరంతరంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అన్నదానంతో పాటు పేద విద్యార్థులకు విద్యా సహాయం, అనారోగ్యంతో బాధపడేవారికి వైద్య సహాయం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే హోప్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక ప్రముఖులు, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
ఆదివారం 29-11-2026

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

మొదటిపేజీ తరువాయి – వారిని ఆశీర్వదించేందుకు ఆయన నేరుగా జగ్గారెడ్డి ఇంటికి వెళ్లారు. ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న వీరిద్దరూ సుమారు 21 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించిన అనంతరం జగ్గారెడ్డి, హరీశ్ రావులు కాసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 2004లో హరీశ్ రావు తొలిసారి మంత్రిగా ఉన్నప్పుడు తాను ఆయనను కలిసి ఆయన చాంబర్‌లోనే భోజనం చేసేవాళ్లమని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు హరీశ్ రావును కలవలేదన్నారు. గత పదేళ్లు హరీశ్ మంత్రిగా, తాను ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికీ ఎన్నడూ కలవలేకపోయానని తెలిపారు. కూతురి పెళ్లికి హరీశ్‌ను పిలవలేకపోయానని, అయితే ఈసారి కుమారుడి వేడుకను మిస్ కావద్దని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు జగ్గారెడ్డి చెప్పారు. తమ కలయిక వెనుక ఎలాంటి రాజకీయాలు, మతలబులు లేవని స్పష్టం చేశారు. హరీశ్ రావు బీఆర్ఎస్‌లో అగ్రనేత అని, తాను కాంగ్రెస్‌లో ఒక స్థాయి నాయకుడినని పేర్కొన్నారు. రాజకీయాలు వేరని, తాము ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించుకోలేదని తెలిపారు. హరీశ్ రావు వెంట మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ ఉన్నారు.

నాలుగు వ్యవస్థలు బలంగా ఉండడం వల్లనే సంక్షోభాలను ఎదుర్కొని నిలబడ్డాం

మొదటిపేజీ తరువాయి – సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థతో పాటు ప్రజాప్రతినిధుల వ్యవస్థ కూడా ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కోర్టు 222 ఏళ్లు, రాజమండ్రి బార్ అసోసియేషన్ 131 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజమహేంద్రవరంలో నిర్వహించిన వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎస్వీఎన్ భట్టి, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ పి.నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామచంద్రరావుతో పాటు పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించిన సీఎం, సీనియర్ న్యాయవాదులు, విశ్రాంత న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు. న్యాయ పాలనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. కోర్టు కేసుల నిర్వహణ, లీగల్ గవర్నెన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే 'లీగల్ ఏఐ స్టాక్'ను అందుబాటులోకి తీసుకురానుందని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆన్‌లైన్ లిటిగేషన్ కేస్ మేనేజ్‌మెంట్ ద్వారా 8.4 లక్షల కేసులను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా కేసుల విశ్లేషణ, కౌంటర్ అఫిడవిట్ల రూపకల్పన, చట్టాలు, నిబంధనలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తెస్తామని వివరించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ సామాన్యుడికి సకాలంలో న్యాయం అందించడమే అందరి లక్ష్యం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కోర్టుల్లో ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉండకుండా లోక్ అదాలత్‌లు, ఆర్బిట్రేషన్, మధ్యవర్తిత్వం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం కూడా ప్రతివాదిగా ఉన్న వివాదాలను కోర్టుల సహకారంతో త్వరగా పరిష్కరించి ప్రజలకు ఊరట కల్పించాలనేది ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు. దేశ 9వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కోకా సుబ్బారావు రాజమండ్రి బార్ అసోసియేషన్‌లోనే ప్రాక్టీస్ చేశారని, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి వీరులు ఇక్కడి నుంచే న్యాయవాద వృత్తిని చేపట్టారని గుర్తుచేసుకున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో పాటు స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నామని, వచ్చే ఏడాది పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని సీఎం వెల్లడించారు. పుష్కరాల పవిత్ర స్నానాలకు రావాల్సిందిగా న్యాయమూర్తులను ఆయన సాదరంగా

కోవిడ్ లాంటి సంక్షోభమే ఎల్‌నినో

మొదటిపేజీ తరువాయి – భాగంగా తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. వాతావరణ అనుకూల స్మార్ట్ రాష్ట్ర నిర్మాణానికి మార్గదర్శక ప్రణాళిక రూపొందించాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, పద్మవిభూషణ్ గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్, ప్రముఖ పర్యావరణ వేత్త, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్, రైతు పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డితో పాటు పలువురు నిపుణులు పాల్గొని అనేక సూచనలు చేశారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ తో పాటు ఇతర అధికారులు, ప్రొఫెసర్లు, వ్యవసాయ, వాతావరణ రంగాల్లో నిపుణులు, మేయర్లు, సర్పంచులు, వన సంరక్షణ సమితి, రైతులు, పర్యావరణ వేత్తలు పాల్గొని వారి అనుభవాలను ఈ వేదికగా పంచుకున్నారు. తుఫాను, వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు నష్టం వెంటనే జరుగుతుంది. కరువు మాత్రం నెమ్మదిగా ప్రారంభమై ఒక సమయానికి తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. ప్రస్తుత చలికాలంలో ఎండాకాలం వాతావరణం ఉంది. పంటలు పండకపోయినా ఆహార ధాన్యాలు ఉన్నాయి. నీటి కరువును ఎదుర్కోవడం ముఖ్యం. రైతులు ఒక పంటను త్యాగం చేస్తే పశుసంపదను కాపాడుకోగలం.

ప్రభుత్వానికి రైతుల సంక్షేమమే తొలి ప్రాధాన్యత. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రకృతిని రక్షించడానికి ప్రభుత్వానికి స్పష్టమైన విధానం కావాలి. నాలుగు గోడల మధ్య కూర్చొని చేయకుండా అనుభవం ఉన్న వారందరితో చర్చించి ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలన్న ఆలోచనతో ఈ సదస్సు నిర్వహించాం.

పెట్టుబడులు – ప్రకృతి పర్యావరణం మాకు రెండు కళ్లలాంటివి.

ప్రతి గ్రామానికి చెరువు... లేదా చెరువు పక్కనే గ్రామం... ఇదే తెలంగాణ చరిత్ర. క్రమేణా కబ్జాలు ఇతరత్రా కారణాలతో కొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. హైదరాబాద్‌లో వందలాది చెరువులు కనుమరుగయ్యాయి. వాటిని కనుక్కుని పునరుద్ధరించడానికే హైడ్రాను తీసుకొచ్చాం. మూసీ నది ప్రపంచంలోనే అత్యధిక కలుషితమైన నదిగా మారింది. మొత్తం నదిని పునరుజ్జీవనం చేయాలని సంకల్పించాం. 2 సె.మీ. వర్షపాతం తట్టుకునే విధంగా హైదరాబాద్ డ్రైనేజీ వ్యవస్థ రూపకల్పన చేయబడింది. కానీ క్లౌడ్‌బరస్ట్‌తో 40 సె.మీ వర్షం కురవడం వంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ మూడు జోన్లుగా విభజించి తెలంగాణ రైజింగ్ 2047 విధానాన్ని నిర్దేశించాం. ప్రకృతిని దుర్వినియోగం చేసిన కారణంగానే ఎల్‌నినో లాంటి విపత్తులు సంభవిస్తున్నాయని, టెక్నాలజీతో పాటు ప్రకృతి సంరక్షణ కూడా అత్యంత కీలకమని శ్రీశ్రీ రవి శంకర్ చెప్పారు.రిజర్వాయర్లలో నీరు లేదని, ఇలాంటి సమయాల్లో పరిశ్రమలకు ట్రీటెడ్ నీటిని అందించాలని, చెరువులను కబ్జా చేస్తే కచ్చితంగా తొలగించాలని, మూసీ నది పునరుజ్జీవనం సాబర్మతీ మోడల్‌లో కాకుండా మూసీ మోడల్‌లో చేయాలని వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ సూచించారు.

ధికారాన్ని శాశ్వతంగా చేతుల్లోకి తీసుకునేందుకే.. మోదీ సర్కార్‌పై ఖర్గే నిప్పులు

మొదటిపేజీ తరువాయి – (డీలిమిటేషన్) బిల్లు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో అధికారాన్ని శాశ్వతంగా తమ చేతుల్లోకి తీసుకునేందుకే మోదీ ప్రభుత్వం ఈ కుట్రకు తెరలేపిందని ఆరోపించారు. కేంద్ర మంత్రివర్గం ఆమోదం పొందిన ఈ రాజ్యాంగ సవరణ బిల్లును నవంబర్ 30న ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ఢిల్లీలోని ఇండియా కూటమి నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కి పెంచడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఖర్గే మండిపడ్డారు. ఈ సవరించిన బిల్లు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 330 ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్‌డ్ స్థానాల పెంపుపై బిల్లులో ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. త్వరలో 2026 జనాభా లెక్కలు రానున్నప్పటికీ, ఆ వివరాల ఆధారంగా కాకుండా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల మేరకే సరిహద్దులను మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియ బాధ్యతలను కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) అప్పగించాలన్న ప్రతిపాదనను ఖర్గే తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని, ఇప్పటికే ఆయన ఆరోపణల బోనులో నిలబడ్డారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ద్వారా తమకు నచ్చిన స్థానాలను జనరల్ గానూ, ఇష్టం వచ్చిన వాటిని రిజర్వ్‌డ్‌గానూ మార్చేసి తీవ్ర అవకతవకలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రిల్‌లో ఈ బిల్లు వీగిపోయిన తర్వాత సంఖ్యాబలం కోసం బీజేపీ కుయుక్తులు పన్నిందని ఖర్గే ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సీపీ, శివసేన వంటి ప్రతిపక్ష పార్టీలను చీల్చి, విపక్షాలను బలహీనపరిచి ఇప్పుడు మళ్లీ బిల్లును ముందుకు తెస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ బిల్లును ప్రస్తుత రూపంలో ఆమోదిస్తే దేశానికి తీరని నష్టం వాటిల్లుతుందని, పార్లమెంట్‌లో ఇండియా కూటమి కలిసికట్టుగా దీనిపై పోరాడుతుందని స్పష్టం చేశారు.

చంద్రబాబు, జగన్ తక్షణమే గళమెత్తాలి

మొదటిపేజీ తరువాయి – ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ తక్షణమే స్పందించి గళమెత్తాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న డీలిమిటేషన్ విధానాలు ప్రజాస్వామ్య మనుగడకే ముప్పుగా మారుతున్నాయని ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో ఉన్నవారైనా, బయట ఉన్నవారైనా దేశ భవిష్యత్తు కోసం కళ్లు తెరవాలని, చంద్రబాబు, జగన్ వంటి నేతలు రాజ్యాంగ రక్షణ కోసం ముందడుగు వేయాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి ఏకంగా 850కి పెంచాలనే ప్రతిపాదనను తీవ్రంగా తప్పుపట్టారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ ఎత్తుగడను తెరపైకి తెస్తోందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంటు ఆమోదం పొందిందని, ప్రస్తుతమున్న 543 స్థానాల్లోనే దానిని తక్షణమే అమలు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అలాంటప్పుడు సీట్లను 850కి పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ 850 సంఖ్య భారత ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీసే చర్య అని ఆయన ఆరోపించారు. ఎన్నికల నియోజకవర్గాల సరిహద్దులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకే బీజేపీ ఈ కొత్త మార్గాన్ని ఎంచుకుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒక చిత్రకారుడి చేతికి ఖాళీ కాన్వాస్ ఇస్తే నచ్చిన బొమ్మ గీసుకున్నట్లుగా, బీజేపీకి 850 సీట్లతో మొత్తం దేశ ఎన్నికల మ్యాప్‌ను ఇష్టానుసారంగా మార్చే వెసులుబాటు లభిస్తుందని అన్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు, వర్గాలను బలహీనపరిచేందుకు, విపక్ష నాయకులను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఈ సరిహద్దుల మార్పును వాడుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా అసోం, జమ్మూకశ్మీర్‌లలో జరిగిన పునర్విభజన ప్రక్రియలను రాహుల్ గాంధీ ఉదాహరణగా ప్రస్తావించారు. అక్కడ అనుసరించిన 'ప్యాక్ అండ్ క్రాక్' వ్యూహాన్ని ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఒకే నియోజకవర్గంలోని లక్షలాది మంది ఓటర్లను మరో చోటికి మార్చడం, భౌగోళిక సంబంధం లేని ప్రాంతాలను కలిపి సరిహద్దులను విడగొట్టడం వంటి పద్ధతులను అసోంలో బీజేపీకి లబ్ధి చేకూరేలా చేశారని ఆరోపించారు. ఇదే తరహా విధానాన్ని మొత్తం దేశానికి విస్తరిస్తే ఎన్నికలు జరగకముందే ఫలితాలు ఒకవైపు మొగ్గే పరిస్థితి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ కమిషన్ స్వరూపంపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పక్షపాతంగా వ్యవహరిస్తోందని, ఇప్పుడు ప్రతిపాదిత కమిషన్‌లో ప్రభుత్వ నామినీలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రభావమే ఎక్కువగా ఉండేలా నిబంధనలు తెస్తున్నారని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన రాహుల్, ఆయన నేతృత్వంలో నిష్పాక్షిక పునర్విభజన సాధ్యం కాదని అన్నారు. ఈ కమిషన్ తీసుకునే నిర్ణయాలను న్యాయస్థానాల్లో సవాలు చేసే అవకాశం లేకుండా చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిష్పాక్షికమైన, అన్ని పార్టీల ప్రతినిధులతో కూడిన స్వతంత్ర కమిషన్‌ను డిమాండ్ చేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం అంశాన్ని ప్రస్తావిస్తూ, తాజా జనాభా లెక్కలు, కుల గణనను పరిగణనలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయాలని చూడటం అన్యాయమని రాహుల్ గాంధీ అన్నారు. ఓబీసీలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల ప్రాతినిధ్యాన్ని అణచివేసేందుకే కుల గణన నివేదికలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాల సంఖ్యను వచ్చే 40 ఏళ్లపాటు పెరగకుండా స్తంభింపజేయడం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. గత 2024 లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 14 కోట్ల మంది ఓటర్ల అర్హతలపై పలు అనుమానాలు ఉన్నాయని, ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సమాచారమే స్పష్టం చేస్తోందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో అక్రమ మార్పులు, ఓట్ల తొలగింపు, చేర్పులు జరిగాయని పలు ఉదాహరణలతో వివరించారు. ఈ అవకతవకలను తాము నిరంతరం ఎండగడుతుండటంతో, తప్పించుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు డీలిమిటేషన్ రూపంలో కొత్త ఎత్తుగడలు వేస్తోందని ఆరోపించారు. దేశంలోని యువత, ముఖ్యంగా జెన్-జీ దేశ భవిష్యత్తు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఎన్నికల వ్యవస్థను, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలు కొనసాగితే తాము చూస్తూ ఊరుకోబోమని, పార్లమెంటు లోపల, బయట పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసే ప్రయత్నాలను ఎంతమాత్రం సహించబోమని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుందని, ఏ నియోజకవర్గాల పునర్విభజన కూడా పాలకులను ఓటమి నుంచి కాపాడలేదని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే ప్రాంతీయ పార్టీలు, విపక్షాలు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన ముగించారు.

అడ్డంకులన్నీ తొలగిస్తాం.. మా సంకల్పాన్ని ఎవరూ ఆపలేరు

మొదటిపేజీ తరువాయి – హామీ ఇస్తూ ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కీలక ప్రకటన చేశారు. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని తేల్చిచెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని ప్రధాని గుర్తుచేశారు. ఈ హక్కును సాధించడం కోసం నిరంతరం కృషి చేస్తున్న వారిలో తానూ ఒకడినని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు ఈ అంశాన్ని వ్యక్తిగతంగా తన దృష్టికి తెచ్చారని, లెక్కలేనన్ని ఉత్తరాలు రాసి తమ ఆకాంక్షలను పంచుకున్నారని తెలిపారు. దేశంలోని నారీశక్తి ఆశీస్సులు, సంపూర్ణ మద్దతు తమ ప్రభుత్వానికే ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు చట్టసభల్లో సముచిత వాటా కల్పించే విషయంలో తమ దృఢ సంకల్పాన్ని ఎవరూ ఆపలేరని ప్రధాని హెచ్చరించారు. ఈ బిల్లును వ్యతిరేకించే రాజకీయ పార్టీలు అసెంబ్లీలు, పార్లమెంట్‌లో మహిళల భాగస్వామ్యాన్ని ఎప్పటికీ అడ్డుకోలేవని స్పష్టం చేశారు. మహిళల రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెరగడం కేవలం కొద్దిరోజుల వ్యవధి మాత్రమేనని, ఇచ్చిన మాట ప్రకారం మహిళా సాధికారతను త్వరలోనే సంపూర్ణంగా సాకారం చేస్తామని ప్రధాని తేల్చిచెప్పారు.d

నడిచైనా బంగ్లాకు వస్తా.. ఉరిశిక్ష ఉన్నా వెనక్కి తగ్గని షేక్ హసీనా

మొదటిపేజీ తరువాయి – ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. 2024 ఆగస్టులో జరిగిన భారీ ప్రజా ఉద్యమంతో 15 ఏళ్ల హసీనా పాలన ముగిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పుడు 1971 విమోచన యుద్ధ విజయానికి గుర్తుగా జరుపుకొనే 'విజయ్ దివస్' రోజైన డిసెంబర్ 16న తిరిగి బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టాలని ఆమె భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి తన ప్రయాణాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని హసీనా కోరుతున్నారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, సాధారణ విమానంలో లేదా అవసరమైతే నడుచుకుంటూ అయినా దేశంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె సహాయకుడు అబూ ఒబైదా అరిన్ 'బీబీసీ'కి తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఆమె దృఢ సంకల్పాన్ని తెలియజేస్తున్నాయి. ప్రజా ఉద్యమాన్ని అణచివేసే క్రమంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం హసీనాకు మరణశిక్ష విధించింది. విద్యార్థుల నిరసనల సమయంలో భద్రతా బలగాల చేతిలో దాదాపు 1,400 మంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నేపథ్యంలో హసీనా తిరిగి వస్తే వెంటనే అరెస్టు చేసి, మరణశిక్షను అమలు చేస్తామని అక్కడి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆమెకు చెందిన అవామీ లీగ్ పార్టీపై కూడా నిషేధం కొనసాగుతోంది.c

తిరుమల శ్రీవారి ఆలయంలో 16వ శతాబ్దం నాటి అరుదైన శాసనం లభ్యం



మొదటిపేజీ తరువాయి – ద్వారపాలకుల ప్రాధాన్యతను, వారి సామాజిక హోదాను అర్థం చేసుకోవడానికి ఈ శాసనం అత్యంత కీలకమైన ఆధారంగా నిలుస్తుందని భారత పురావస్తు శాఖ వెల్లడించింది. ఆ కాలంలో ద్వారపాలక హోదా అనేది కేవలం ఒక సాధారణ కాపలా పని మాత్రమే కాదని, రాజ దర్బారులో ఎంతో ప్రాముఖ్యత, పలుకుబడి కలిగిన ఉన్నత పరిపాలనా పదవిగా ఉండేదని ఈ శాసన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. విజయనగర పాలకులు, వారి ఆస్థాన ప్రముఖులకు తిరుమల క్షేత్రంతో ఉన్న బలమైన ఆధ్యాత్మిక సంబంధాన్ని ఈ ఆవిష్కరణ మరోసారి రుజువు చేస్తోంది. అంతేకాకుండా, తిరుమల ఆలయ రికార్డుల్లో కన్నడ శాసనాల చారిత్రక ప్రాధాన్యతను కూడా ఇది చాటుతోంది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న మిగిలిన చారిత్రక శాసనాల నకళ్లను (ఎపిగ్రఫీ కాపీలు) నమోదు చేసే ప్రక్రియను భారత పురావస్తు శాఖ 2026 డిసెంబర్ 1వ తేదీన ప్రారంభించనుంది.

తెలంగాణలో 17 నుంచి 26కు పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్య



మొదటిపేజీ తరువాయి – కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ అంశంపై తమ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదని, తెలంగాణకు జరిగే ఏ అన్యాయాన్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు. 2051 వరకు అంతరాష్ట్ర ప్రాతినిధ్య నిష్పత్తి మారకుండా రక్షణ కల్పించాలనేది తమ డిమాండ్ అని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లో సీట్లను 50 శాతం సమానంగా పెంచాలన్న తాజా ప్రతిపాదన తమ ఆందోళనలను పరిష్కరిస్తోందని తెలిపారు. ఈ సవరించిన బిల్లు ఆమోదం పొందితే తెలంగాణ లోక్‌సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 17 నుంచి ఏకంగా 26కు పెరుగుతుందని కేటీఆర్ వివరించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని, దానికి నియోజకవర్గాల పునర్విభజన మార్గం సుగమం చేస్తోందని అన్నారు. కాగా, తమిళనాడులోని డీఎంకే సైతం తమ ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకుగానూ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వెనువెంటనే బీఆర్ఎస్ కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకోవడం జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికాలో తుపాను బీభత్సం.. వరద తగ్గినా వీడని ప్రమాదం



మొదటిపేజీ తరువాయి – ఇంకా ప్రమాదకరంగానే ఉన్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. నీట మునిగిన రహదారులు, తెగిపడిన విద్యుత్ తీగలు, బలహీనపడిన భవనాల రూపంలో కనిపించని ముప్పు పొంచి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా నార్త్ కరోలినా తీరప్రాంతాలు, న్యూయార్క్ నగరంలో పరిస్థితులు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. నార్త్ కరోలినాలోని కేప్ హట్టెరస్ నేషనల్ సీషోర్ పరిసరాల్లో బీచ్‌లు, పార్కింగ్ ప్రాంతాల్లో నిలిచిన వరద నీటిలోకి ఎవరూ వెళ్లవద్దని నేషనల్ పార్క్ సర్వీస్ సందర్శకులకు విజ్ఞప్తి చేసింది. తుపాను ధాటికి మురుగునీటి వ్యవస్థలు దెబ్బతినడంతో ఆ నీరు తీవ్రంగా కలుషితమై ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. సముద్ర తీరాలలో పెద్దఎత్తున శిథిలాలు పేరుకుపోయాయని, ప్రసిద్ధ ఏవాన్ ఫిషింగ్ పీర్ కూడా దెబ్బతిన్నదని అధికారులు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేస్తూ పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని, సందర్శకులు, సిబ్బంది భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యమని తూర్పు నార్త్ కరోలినా నేషనల్ పార్క్స్ సూపరింటెండెంట్ డేవిడ్ హల్లాక్ తెలిపారు. మరోవైపు న్యూయార్క్ నగరంలో అత్యవసర సేవల విభాగం ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. తుపాను తీవ్రతకు నష్టపోయిన లేదా పగుళ్లు వచ్చిన భవనాల్లోకి తిరిగి ప్రవేశించే ముందు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన ఇంజనీర్ లేదా ఆర్కిటెక్ట్‌తో తనిఖీ చేయించుకోవాలని స్పష్టం చేసింది. నిలిచి ఉన్న వరద నీటిలో ప్రమాదకర రసాయనాలు, మురుగు కలిసి ఉండే అవకాశం ఉందని, అలాగే నీటి లోపల విద్యుత్ తీగలు తెగిపడి ఉంటే షాక్ కొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది. కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని కోరింది. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, బేస్‌మెంట్లు మరియు లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారి క్

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
ఆదివారం 29-11-2026

జనగణనలో ఓబీసీల కులగణన చేపట్టాల్సిందే

బీసీలను మోసం చేస్తామంటే బీజేపీకి తగిన బుద్ధి చెబుతాం

టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నవీన్ ఆచారి



నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28,2026: ఢిల్లీలో "అఖిల భారత కుల గణన సమన్వయ కమిటీ" ఆందోళనలో పాల్గొన్న టీఆర్ఎస్ ముఖ్య నాయకులు న్యూఢిల్లీ విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయాల్లో బీసీలకు వారి జనాభా దామాషాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉండాలని తమ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత బలంగా కోరుకుంటున్నారని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు నవీన్ ఆచారి తెలిపారు. దేశవ్యాప్తంగా బీసీల జనాభా ఎంత అన్న సంఖ్య తేలితే తప్ప వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కవని అన్నారు. కేంద్రం నిర్వహిస్తున్న జనగణనలో కుల గణన చేపట్టాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. జనగణనలో ఓబీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. "అఖిల భారత కులగణన సమన్వయ కమిటీ" ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో శనివారం నిర్వహించిన ఆందోళనలో టీఆర్ఎస్ తరఫున ఆయన పాల్గొని మాట్లాడుతూ బీసీలకు అన్యాయం చేసేందుకే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఓబీసీ కుల గణన చేపట్టడం లేదన్నారు. ఈ కుట్రను ఎట్టి పరిస్థితుల్లో సాగనివ్వబోమని హెచ్చరించారు. దేశ నిర్మాణం కోసం రక్తం, చెమటను దారపోసిన బీసీలు ఇప్పుడు తమ కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీసీల కోసం పనిచేసే పార్టీలకే మన మద్దతు ఉండాలన్నారు. బీసీలకు అన్యాయం చేసే అన్ని పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. జనాభాలో మన వాటా ఎంత ఉందో అన్ని రంగాల్లో అంత వాటా మనకు దక్కాల్సిందేనని అన్నారు. ఓబీసీ జనగణన కోసం 'అఖిల భారత కుల గణన సమన్వయ కమిటీ చేపట్టే ఏ కార్యక్రమానికైనా టీఆర్ఎస్ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎదురుగట్ల సంపత్ గౌడ్, నరేష్ ప్రజాపతి, కోల శ్రీనివాస్, ఎత్తరి మారన్న, మహేందర్ ముదిరాజ్, శ్రమణ్, ఆకాశ్, సురభి తదితరులు పాల్గొన్నారు.



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండ -- కూన శ్రీనివాస్ గౌడ్

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా

కృషి చేస్తాం: కూన శ్రీనివాస్ గౌడ్

నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28,2026: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ శనివారం షాపూర్ నగర్‌లోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) నుంచి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.2 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. కొంపల్లికి చెందిన పోగుల వెంకట్ రెడ్డికి రూ.60,000, షాపూర్ నగర (ఎన్.ఎల్.బి. నగర్)కు చెందిన మాధురికి రూ.14,000, అపురూప కాలనీకి చెందిన పుట్ట పద్మకు రూ.40,000, జగద్గిరిగుట్టకు చెందిన లక్ష్మికి రూ.45,000, పాండు బస్తీకి చెందిన మల్లేశంకు రూ.40,000 చొప్పున మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా తమ వంతు కృషి నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఉలిపి శ్యామ్, బాలప్ప, యాం సాగర్, తౌసిఫ్, రాజిరెడ్డి, శ్యామల, శంకర్, స్వామి, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గోద్రెజ్ ప్రాపర్టీస్ నిర్మాణ బ్లాస్టింగ్ కారణంగా 4వ ఫేజ్ నివాసితులకు ఇబ్బందులు

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం

అందజేసిన: జనసేన నాయకులు

నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28,2026: శనివారం కెపిహెచ్‌బి 4వ ఫేజ్‌లో గోద్రెజ్ ప్రాపర్టీస్ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ వల్ల తాము పడుతున్న ఇబ్బందులను స్థానిక ప్రజలు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ప్రేమ కుమార్ సూచనల మేరకు జనసేన పార్టీ నాయకులు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కెపిహెచ్‌బి 4వ ఫేజ్ నివాసితులు బ్లాస్టింగ్ సమయంలో భవనాలకు అధిక ప్రకంపనలన,శబ్ద కాలుష్యం వలన రాత్రిపూట చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని , దుమ్ము, ధూళితో శ్వాస సమస్యలు వస్తున్నాయని కమిషనర్ కి వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ని అసిస్టెంట్ కమిషనర్ రమణ ని గోద్రెజ్ ప్రాపర్టీస్ అపార్ట్మెంట్ నిర్మిస్తున్న ప్రదేశానికి ఇన్స్పెక్షన్ చేయమని ఆదేశించడం తో కమిషనర్ ఆదేశాల మేరకు ఇరువురు అధికారులు బ్లాస్టింగ్ చేస్తున ప్రాంగణానికి వచ్చి అక్కడున్న ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల వివరాలను జనసేన నాయకులతో చర్చించి , అనంతరం నిర్మాణ నిర్వహకులతో చర్చించి త్వరలో స్థానికులు ప్రజల సమస్యల పరిష్కారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, , ఆళ్ల నరేంద్ర ,పోలెబోయిన శ్రీనివాస్, గోవిందా, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు హర్షణీయం.. బొబ్బ నవత రెడ్డి

- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న కేటీఆర్‌కు మాజీ కార్పొరేటర్ కృతజ్ఞతలు
- మహిళల సంపూర్ణ మద్దతుతో రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదు
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.

నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28 2026: మహిళా రిజర్వేషన్ల అమలుకు, దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు భారత రాష్ట్ర సమితి తీసుకున్న స్పష్టమైన, సాహసోపేతమైన నిర్ణయం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు ఆమె శనివారం ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చట్టసభల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు అందరూ నిలవడం ద్వారా బీఆర్ఎస్ తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకుందని కొనియాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తూ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో మహిళా లోకం చేతిలో ఘోర పరాభవం తప్పదని బొబ్బ నవత రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

మహిళల అండతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే..

కాంగ్రెస్‌కు తగిన బుద్ధి

దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు రాజకీయ సాధికారత కల్పించే విషయంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుందని బొబ్బ నవత రెడ్డి పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లకు మద్దతుగా నిలబడి, మహిళా లోకం ఆకాంక్షలకు అండగా నిలిచిన కేటీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహిళల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న గౌరవం, చిత్తశుద్ధి ఈ నిర్ణయంతో మరోసారి స్పష్టమైంది. మహిళల సంపూర్ణ మద్దతుతో రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరిపై బొబ్బ నవత రెడ్డి ఘాటుగా విరుచుకుపడ్డారు. ఒకవైపు మహిళా సంక్షేమం అంటూ పెద్దపెద్ద మాటలు చెబుతూ, మరోవైపు కీలకమైన మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడింది.



మహిళల రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో ప్రజలు, ముఖ్యంగా మహిళలు తగిన బుద్ధి చెబుతారు. ఆ పార్టీకి పరాభవం తప్పదని ఆమె మండిపడ్డారు.



ఫూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి

నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28,2026: మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు గుండాగోని భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే 137వ వర్ధంతి సందర్భంగా సీతాఫలమండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఓబీసీ మోర్చా మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూట గణేష్ ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫూలే సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఓబీసీ ఇన్‌చార్జి మేకల సారంగపాణి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వై. సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముదుగుల సురేష్, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, నీలి శ్రీనివాస్, సత్తురి రవీందర్, ఆకుల సంపత్, సుంకరి భానుమతి, క్రిష్ణమూర్తి, రవి ప్రసాద్ గౌడ్, ఆకారం రమేష్, ఎంపాటి భాస్కర్, ఏడు కొండలు, అంబాలా రాజేశ్వర్, గడ్డం నవీన్, భాస్కర్ గిరి, క్రాంతి గిరి, వెంకటేష్, అరవింద్ కుమార్, పంపరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ మా ఆత్మవు నీవే: సింగూరు పాండు

అంబేద్కర్ పార్క్ లో జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి



నిజం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి ,28 నవంబర్ 2026: వర్ణ వివక్షను రూపుమాపడం కోసం మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ ఫూలే కార్యాచరణ మహోన్నతమైనదని జ్ఞానమాల కన్వినర్ సింగూరు పాండుగరన్నారు. అంబేద్కర్ పార్క్ లో జ్ఞానమాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి కార్యక్రమంలో జ్ఞానమాల కన్వినర్ సింగూరు పాండు పాల్గొని నివాళులు అర్పించరు. ఒకప్పుడు మన దేశంలో స్త్రీలకు అట్టడుగు వర్గాలకు అక్షరం ముక్క నేర్చుకునే హక్కు లేదు, ఆ కట్టుబాట్లను బద్దలు కొడుతూ అవమానాలను దాడులను లెక్కచేయకుండా 1848లో తన భార్య సావిత్రిబాయితో కలిసి దేశంలోనే తొలిసారిగా బాలికల పాఠశాలను అలాగే శుద్ధుల కోసం బడులను ప్రారంభించారు. పురోహితులు ప్రమేయం లేకుండా వివాహాలను జరిపించే పత్రమయ సంస్కృతి కోసం 1873లో సత్యశోధక్ సమాజ్ ను స్థాపించిన పుణ్య దంపతులు, అధిపత్య వర్గాల కుట్రలను దాటుకొని 1888లో బొంబాయి ప్రజల గుండెల్లోంచి నేరుగా మహాత్మా అని బిరుదును అందుకున్నారు. విదేశీ పాలన కింద స్వదేశీ సామాజిక బానిసత్వం పోవాలని పోరాడిన పులే ఆశయాల్లే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి మార్గదర్శకంమైయ్యాయి, మాలిలు, కుంబీలు,వడ్రంగులు, మహర్లు, మంగలిలు మన అందరిదీ మూల కుటుంబమని మహాత్ముడు ఆనాడే మనకు చాటి చెప్పారు. చిత్రంలో కార్యనిర్వాహన సభ్యులు బేగరి నర్సింహులు పోతురాజు రమేష్, బచ్చలి వినోద్ రావు మరియు గిగ్ మహిళా కార్మికులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించరు.

మోండో స్కోలారిస్ స్కూల్లో ఘనంగా "పల్లెకు పాదాం"



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28,2026: కేపీహెచ్‌బీ డివిజన్ గోపాలనగర్ రోడ్ నెం. 1లో లోని మోండో స్కోలారిస్ - ది ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం "పల్లెకు పొదాం" కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. రైతులు పండించిన స్వచ్ఛమైన, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో, చిన్నారులలో వ్యవసాయం పట్ల, రైతుల పట్ల గౌరవం పెంపొందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేపీహెచ్‌బీ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన స్టాళ్లను సందర్శించి, చిన్నారి రైతులను, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, "నేటి తరం పిల్లలకు వ్యవసాయ విలువలు తెలియజేస్తూ, రైతును గౌరవించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మోండో స్కోలారిస్ యాజమాన్యాన్ని అభినందించాలి. పిల్లలు స్వయంగా రైతులుగా మారి అమ్మకాలు చేయడం చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో తాజా కూరగాయలు, పండ్లు, సేంద్రీయ ఉత్పత్తులు, చేతిపనులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, చిన్నారులను ప్రోత్సహిస్తూ కొనుగోళ్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆయన అభినందనలు తెలిపారు

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: బండి రమేష్



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28,2026: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఖైతలపూర్ డివిజన్, అంజయ్య నగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బాసెట్టి నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో విద్య, సమానత్వం, మహిళా సాధికారత కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, తూము వినయ్, చున్నుపాషా, శంకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలేవర్ధంతి సందర్భంగా ఘనంగానివాళులు



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28 2026: మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్ చౌరస్తాలో బి.సి వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యాభివృద్ధికి, కుల నిర్మూలనకు జ్యోతిరావు ఫూలే చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాశెట్టి నర్సింగ్ రావు, జిల్లా గోపాల్, తుకారాం, యాదిలాల్, చెరుకు సత్యనారాయణ, ప్రకాష్, అశోక్, సత్యనారాయణ, హేరతి తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలురకు స్వెట్టర్లు, పండ్ల పంపిణీ





నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28,2026: రాజ్యాంగ దినోత్సవం, కుమారుడి పుట్టినరోజు సందర్భంగా సత్తార్ జీ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 51 మంది అనాథ బాలురకు స్వెట్టర్లు, చాక్లెట్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. హైదరాబాద్ విజయనగర్ కాలనీలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఉన్న అనాథ హోంలో గురువారం సాయంత్రం ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ తరఫున షేక్ సత్తార్ సాహెబ్ తన కుమారుడు షేక్ కమాల్ హసన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన సతీమణి షేక్ రుఖ్ బేగం సుల్తానా, డాక్టర్ డి. ఇస్మాయిల్, జహురుద్దీన్ పాల్గొన్నారు.

కార్తీగై దీపం కేసులో విజయ్ ప్రభుత్వం ఇరుక్కుంది

సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రపతి పాలన వరకు వెళ్తుందా?

నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28,2026: మిత్రులారా, ఎన్నికలకు ముందు హిందూ దేవాలయాలకు వెళ్లి, చేతులు జోడించి, దండం పెట్టుకుని, పూజలు చేసిన విజయ్, గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత చేసిన పనేంటో ఇప్పుడు తమిళనాడు మొత్తం చూస్తోంది. తిరుపరంకుండ్రం కొండపై కార్తీగై దీపం వెలిగించాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆర్డర్ ఇచ్చింది మిత్రులారా. నవంబర్ 20న సుప్రీంకోర్టు చెప్పింది ఏంటంటే, దీపతూన్ అనే రాతి స్తంభం దగ్గర ఒకసారి దీపం వెలిగించండి అని. కానీ విజయ్ ప్రభుత్వం, తమిళనాడు అధికారులు ఆ ఆర్డర్ ను పట్టించుకోలేదు. దీపాన్ని వేరే చోట వెలిగించి, కోర్టు ఆర్డర్ ను బేఖాతరు చేశారు. దీంతో సుప్రీంకోర్టు ఆగ్రహానికి గురైంది మిత్రులారా. నవంబర్ 27న జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ విపుల్ పంచోలీ ధర్మాసనం ఏం చేసిందో తెలుసా? ఆలయ ధర్మకర్తల బోర్డును వెంటనే సస్పెండ్ చేసింది. రిటైర్డ్ జడ్జీలు జస్టిస్ వైద్యనాథన్, జస్టిస్ పార్థిబన్ లను రిసీవర్లుగా నియమించి, ఆలయ పరిపాలనను వారి చేతికి అప్పగించింది. నవంబర్ 28న దీపతూన్ దగ్గరే దీపం వెలిగించాలని, ప్రతి భక్తుడు దీపం వెలిగించవచ్చని ఆర్డర్ ఇచ్చింది. భద్రత కోసం సీఆర్పీఎఫ్ ను రంగంలోకి దింపింది. రాష్ట్ర పోలీసుల మీద నమ్మకం లేదని కోర్టు చెప్పినట్టయింది. దర్గా నుంచి 50 మీటర్ల దూరంలో దీపం వెలిగించాలని, దర్గాకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని కూడా చెప్పింది. అంతే కాదు మిత్రులారా, సుప్రీంకోర్టు తమిళనాడు చీఫ్ సెక్రటరీ, డీజీపీ, హిందూ ధార్మిక శాఖ సెక్రటరీ, కమిషనర్, మదురై కలెక్టర్, ఎస్పీ, కమిషనర్ ఆఫ్ పోలీస్ సహా 14 మంది అధికారులు + ట్రస్టీలకు కోర్టు ధిక్కరణ నోటీసులు ఇచ్చింది. చీఫ్ సెక్రటరీకి విడిగా అఫిడవిట్ వేయమని చెప్పింది. డిసెంబర్ 15న వారందరూ స్వయంగా కోర్టుకు వచ్చి సమాధానం చెప్పాలని ఆదేశించింది. కోర్టు మాటల్లోనే చెప్పాలంటే మిత్రులారా, "ఇది ముందస్తు కుట్రతో చేసిన ఉద్దేశపూర్వక ధిక్కరణ, ఇలాంటి పరిస్థితులను ఇనుప చేతితో అణచివేయాలి, లేకపోతే రాజ్యాంగ సంక్షోభం వస్తుంది" అని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించింది. మిత్రులారా, కోర్టు ఆర్డర్ తర్వాత నవంబర్ 28న సాయంత్రం సరిగ్గా 5 గంటలకు దీపతూన్ పైన దీపం వెలిగింది. 30 కేజీల నెయ్యి, 50 మీటర్ల వత్తి, 5 కేజీల కర్పూరంతో ఆ పవిత్ర జ్యోతి వెలిగింది. కొండపైకి 50 మంది భక్తులను మాత్రమే అనుమతించారు. "వెట్రివేల్ మురుగన్కు అరోహరా" అంటూ భక్తులు ఆనందంతో కేకలు వేశారు.



ఆ అధికారులు సీఎం పేరు చెబితే ఏమవుతుంది?

మిత్రులారా, ఇదే ఈ కేసులో అత్యంత డేంజర్ పాయింట్.

ఇప్పటి వరకు ఒక పిటిషనర్ మాత్రమే సీఎం పాత్రపై విచారణ జరపాలని అడిగారు, కోర్టు ఇంకా సీఎంను పార్టీగా చేర్చలేదు. కానీ డిసెంబర్ 15న ఆ అధికారుల్లో ఎవరైనా లేచి, "మేం స్వయంగా చేయలేదు, సీఎం ఆఫీస్ నుంచి, సీఎం దగ్గర నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాల మేరకే మేం సుప్రీంకోర్టు ఆర్డర్ ను అమలు చేయలేదు" అని చెబితే, కథ మొత్తం మారిపోతుంది. అప్పుడు సుప్రీంకోర్టు వెంటనే సీఎంను కూడా పార్టీగా చేరుస్తుంది. "ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? ఫైల్ నోటింగ్ చూపించండి" అని అడుగుతుంది. సీఎంకు కూడా కోర్టు ధిక్కరణ నోటీసు ఇచ్చి, స్వయంగా హాజరు కావాలని ఆదేశించే అవకాశం ఉంది. "పై అధికారి చెప్పాడు కాబట్టి చేశాను" అనేది కోర్టు ధిక్కరణ నుంచి తప్పించుకోవడానికి కుదరదు. ఎందుకంటే రాజ్యాంగంలో అత్యున్నత ఆదేశం సుప్రీంకోర్టు ఆదేశమే. సీఎం ఆదేశం కంటే సుప్రీంకోర్టు ఆదేశమే గొప్పది. అధికారులు పేరు చెప్పకపోతే విజయ్ సేఫ్, అధికారులు ఇరుక్కుంటారు. అధికారులు పేరు చెబితే అధికారులు కొంత సేఫ్ అవుతారు, విజయ్ నేరుగా ఇరుక్కుంటాడు. అందుకే డిసెంబర్ 15న ఆ అధికారులు ఏం చెబుతారో అనేదాని మీదే విజయ్ రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కోర్టు ధిక్కరణ చట్టం ప్రకారం 6 నెలల వరకు జైలు, జరిమానా విధించే అవకాశం కూడా ఉంది.

అంటే రాష్ట్రపతి పాలనకు ఆదేశించవచ్చా?

మిత్రులారా, ఇక్కడ ఒక టెక్నికల్ తేడా అర్థం చేసుకోవాలి.

సుప్రీంకోర్టు నేరుగా రాష్ట్రపతి పాలన విధించలేదు. రాష్ట్రపతి పాలన అనేది ఆర్టికల్ 356 కింద వస్తుంది. ముందు గవర్నర్ రిపోర్ట్ ఇవ్వాలి, ఆ తర్వాత కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవాలి, అప్పుడు రాష్ట్రపతి ప్రకటిస్తారు. కానీ సుప్రీంకోర్టు రాష్ట్రపతి పాలనకు దారి తీసేంత బలమైన తీర్పు ఇవ్వగలదు. "ఈ రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం పనిచేయడం లేదు, ప్రభుత్వం కోర్టు ఆర్డర్ ను కూడా లెక్కచేయడం లేదు" అని సుప్రీంకోర్టు తన తీర్పులో రాస్తే, అదే గవర్నర్ రిపోర్ట్ కు, కేంద్ర నిర్ణయానికి అత్యంత బలమైన ఆధారం అవుతుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే, సుప్రీంకోర్టు స్వయంగా రాష్ట్రపతి పాలన పెట్టదు, కానీ "ఈ రాష్ట్రంలో రాజ్యాంగం పనిచేయడం లేదు" అని సుప్రీంకోర్టు చెబితే, ఆ తర్వాత రాష్ట్రపతి పాలన పెట్టడానికి ఎవరూ అడ్డు చెప్పలేరు.

మరి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేస్తుంది?

మిత్రులారా, నా అభిప్రాయం ప్రకారం కేంద్ర బీజేపీ ప్రభుత్వం తమిళనాడులో రాష్ట్రపతి పాలన పెట్టడానికి మొదటి నుంచి వ్యతిరేకం. దానికి కారణాలు ఉన్నాయి. బొమ్మై తీర్పు ప్రకారం రాష్ట్రపతి పాలనను కోర్టులో సవాలు చేయవచ్చు. తప్పుడు కారణంతో పెడితే సుప్రీంకోర్టు కొట్టేసి, ఆ ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకురావచ్చు. అప్పుడు కేంద్రానికి దేశం ముందు పరువు పోతుంది. తమిళనాడులో రాష్ట్రపతి పాలన పెడితే, "ఢిల్లీ తమిళుల మీద దాడి చేస్తోంది" అని విజయ్, డీఎంకే అందరూ కలిసి ప్రచారం చేస్తారు. దానివల్ల విజయ్ కి సానుభూతి ఓట్లు పెరుగుతాయి, బీజేపీకి వ్యతిరేకత పెరుగుతుంది.

కాబట్టి బీజేపీ నేరుగా ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్ళీ ఎన్నికలు పెట్టదు. బీజేపీ వాడే వ్యూహం వేరు.

"మేం ఏమీ చేయలేదు, సుప్రీంకోర్టే చెప్పింది" అని చెప్పి, కోర్టు తీర్పుతో విజయ్ ను ప్రజల ముందు దోషిగా నిలబెట్టడం. అసెంబ్లీలోనే అవిశ్వాసం ద్వారా, లేదా విజయ్ కూటమిలోని ఎమ్మెల్యేలు విడిపోయేలా చేసి ప్రభుత్వాన్ని పడగొట్టడం. అప్పుడు గవర్నర్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని పిలుస్తాడు, లేదా అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలు పెడతాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే మిత్రులారా, కేంద్ర బీజేపీ విజయ్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తే విజయ్ హీరో అవుతాడు. బదులుగా సుప్రీంకోర్టు తీర్పుతో, ప్రజల ముందు విజయ్ ను దోషిగా నిలబెట్టి, ఆయన కూటమినే చీల్చి, రాజకీయంగా ఓడించాలని చూస్తుంది. అదే బీజేపీ స్టైల్ – నేరుగా కూల్చరు, లోపల నుంచి కూలిపోయేలా చేస్తారు.

హిందువుల మనోభావాలు ఎలా ఉన్నాయి?

మిత్రులారా, ఇప్పుడు హిందువుల్లో ఒకవైపు సంతోషం, మరోవైపు ఆవేదన.

సుప్రీంకోర్టు జోక్యంతో దీపం వెలిగింది అనే సంతోషం ఉంది. కానీ ఒక హిందూ పండుగ కోసం ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్లాల్సి వచ్చింది, సీఆర్పీఎఫ్ ను దింపాల్సి వచ్చింది అనే బాధ కూడా ఉంది. ఎన్నికలకు ముందు గుడికి వెళ్లిన విజయ్, ఇప్పుడు హిందూ పండుగ విషయంలో కోర్టు ఆర్డర్ ను కూడా అమలు చేయలేకపోయాడు అనే ఆవేదన హిందువుల్లో ఉంది. మిత్రులారా, ఇది కేవలం ఒక దీపం గురించి కాదు. ఇది హిందువుల విశ్వాసం గురించి, కోర్టు ఆర్డర్ ను ఒక ముఖ్యమంత్రి ప్రభుత్వం గౌరవిస్తుందా లేదా అనే దాని గురించి. డిసెంబర్ 15న సుప్రీంకోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఇప్పుడు యావత్ దేశం ఎదురుచూస్తోంది. ఈ దేశంలో ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాల్సిందే . మెజారిటీ హిందువుల మనోభావాలను గౌరవించని ఏ నాయకుడు భవిష్యత్తులో రాజకీయాలలో మనుగడ సాగించలేడు అన్నది వాస్తవం మిత్రులారా!

రూ.2,47,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం... రూ.2,27,000 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా: బండి రమేష్



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28 2026: శనివారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గ భవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ చేతుల మీదుగా మొత్తం రూ.2,47,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను ఆరుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:

1. బాలానగర్ డివిజన్, దిల్‌కుష్‌నగర్‌కు చెందిన మొహమ్మద్ మతీన్ -- రూ.47,500.
2. బాలానగర్ డివిజన్, రాజు కాలనీకి చెందిన పోత రాజు -- రూ.60,000.
3. ఫతేనగర్ డివిజన్‌కు చెందిన మద్దూరి పృథ్వీరాజ్ -- రూ.16,000.
4. కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన బడిగ రవిచంద్రశేఖర్ -- రూ.60,000.
5. ఫతేనగర్‌కు చెందిన గంగు పద్మావతి -- రూ.31,000.
6. కూకట్‌పల్లికి చెందిన కే.ఎస్. సుమేష్ -- రూ.32,500.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, తూము వినయ్, జున్ను పాషా, మధురి రాము, క్రాంతి, శంకర్, మేఘనా, శ్రావణ్, రాజ్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

మేడిపల్లి పోలీసులు





నిజం న్యూస్ ప్రతినిధి,మేడిపల్లి, నవంబర్ 28 : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏసీపీ బి. మోహన్ కుమార్, సీఐ జేలందర్ రెడ్డి . మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను స్టేషన్ కు పిలిపించి, ఏసీపీ బి. మోహన్ కుమార్ సీఐ జలందర్ రెడ్డి వారి ప్రస్తుత స్థితిగతులను, జీవనోపాధి, నివాసం, వారి యొక్క కుటుంబ నేపథ్యం తదితర వివరాలను క్షుణ్ణంగా విచారించారు. ఇకపై ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల్లో, నేర కార్యకలాపాల్లో పాల్గొనవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దని వారిని గట్టిగా హెచ్చరించారు. ఎవరైనా మళ్ళీ నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం బైండోవర్, పీడీ యాక్ట్ వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా జీవించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఏసీపీ తెలిపారు.

ఘనంగా ముగిసిన సైబరాబాద్ మూవ్స్-2026

200 మందికి పైగా భాగస్వాములు...5,000 మందికి పైగా ప్రతినిధులు హాజరు..

ప్రజా రవాణా బలోపేతం, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు కీలక నిర్ణయాలు



నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28, 2026: టీ-హబ్, రాయదుర్గంలో మూడు రోజుల పాటు నిర్వహించిన లిసైబరాబాద్ మూవ్స్--2026లి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విభాగాలు, పారిశ్రామిక రంగం, విద్యాసంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు, ప్రజలతో సహా లి200 మందికి పైగా భాగస్వాములు పాల్గొనగా, 5,000 మందికి పైగా హాజరయ్యారు.లి సైబరాబాద్ ప్రాంతంలో భవిష్యత్ రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచడం, స్థిరమైన రవాణా విధానాలను ప్రోత్సహించడం, ప్రజా రవాణాను బలోపేతం చేయడం, రహదారి భద్రత, అందరికీ అందుబాటులో ఉండే రవాణా సదుపాయాలు, ప్రజా అవసరాలకు అనుగుణమైన పట్టణ అభివృద్ధి వంటి అంశాలపై వివిధ రంగాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా సమిష్టిగా చర్చించారు.

ముఖ్యమైన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు





1. కార్పొరేట్ మొబిలిటీ అండ్ సస్టైనబిలిటీ ప్రతిజ్ఞలి

15కు పైగా ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ మొబిలిటీ అండ్ సస్టైనబిలిటీ ప్రతిజ్ఞపై సంతకాలు చేశాయి. 2027 నాటికి ఉద్యోగుల రాకపోకల కోసం వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని 10 శాతం తగ్గించేందుకు ఈ సంస్థలు కట్టుబడ్డాయి. ఇందుకోసం ఉమ్మడి రవాణా, ప్రజా రవాణా, చివరి మైలు కనెక్టివిటీ, కంపెనీ షటిల్ సేవలు, హైబ్రిడ్ వర్క్ విధానాలను ప్రోత్సహించనున్నాయి.

2. సైబరాబాద్ మూవ్స్ లివింగ్ ల్యాబ్ ఏర్పాటులి

సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ూజూజ), ఔ=× ఇండియా మరియు ×ూజ=జు సంస్థలు కలిసి లిసైబరాబాద్ మూవ్స్ లివింగ్ ల్యాబ్‌లి ఏర్పాటుకు సంబంధించి అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకున్నాయి. ఈ వేదిక ద్వారా ఆధారాలతో కూడిన రవాణా, రహదారి భద్రత పరిష్కారాలను ప్రయోగాత్మకంగా అమలు చేసి, పరీక్షించి, విస్తృత స్థాయిలో అమలు చేయడానికి అవకాశం కలుగుతుంది.

3. రహదారి భద్రత మార్గదర్శకాల ఆవిష్కరణలి

ూజూజ 20వ వార్షికోత్సవం సందర్భంగా లిసేఫర్ రూట్స్ టు స్కూల్స్ (పాఠశాలలకు సురక్షిత మార్గాలు)లి మరియు లిసేఫర్ జంక్షన్స్ (సురక్షిత కూడళ్లు)లి అనే రెండు ముఖ్యమైన మార్గదర్శకాలను ఆవిష్కరించారు. ఈ మార్గదర్శకాలు ప్రాంతవ్యాప్తంగా రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఆచరణాత్మక చర్యలకు దోహదపడనున్నాయి.

4. అంతర్జాతీయ రవాణా రంగ నిపుణుల భాగస్వామ్యంలి

ప్రపంచ ప్రఖ్యాత రవాణా రంగ నిపుణులు ఎన్రిక్ పెనలోసా మరియు శశి వర్మ సైబరాబాద్ మూవ్స్--2026లో పాల్గొన్నారు. బొగోటా, లండన్ నగరాల్లో అమలవుతున్న రవాణా విధానాలు, ప్రజలకు ప్రాధాన్యతనిచ్చే రవాణా వ్యవస్థలు, అధిక సామర్థ్యం కలిగిన ప్రజా రవాణా, ఆర్థికంగా పోటీతత్వం కలిగిన నగరాల అభివృద్ధిపై తమ అంతర్జాతీయ అనుభవాలను పంచుకున్నారు.

ప్రజా రవాణా రంగంలో కీలక ప్రకటనలు

5. కాంట్రా ఫ్లో ప్రజా రవాణా పైలట్ ప్రాజెక్ట్‌లి

ప్రజా రవాణా సేవలను మరింత విశ్వసనీయంగా, వేగవంతంగా మార్చడంతో పాటు ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సైబరాబాద్ పోలీస్ శాఖ కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాంతంలోని అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఒకదానిపై వారం రోజుల్లో కాంట్రా ఫ్లో ప్రజా రవాణా పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించింది.

6. సైబరాబాద్‌కు 510 కొత్త బస్సులులి

సైబరాబాద్ ప్రాంతంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాబోయే రెండేళ్లలో లి510 కొత్త బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు ు+ూ=ుజ ప్రకటించింది.లి వీటిలో:

- 450 ఏసీ బస్సులు.
- 60 మినీ బస్సులు.
- ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక బస్సు సేవలు.

7. బహుళ రవాణా వ్యవస్థల అనుసంధానంలి

ప్రజా రవాణా ప్రయాణాలను మరింత సులభతరం, సౌకర్యవంతంగా మార్చేందుకు ూజూవఅ ణఘ్ఘు ువశ్రీఘఅస్త్రుఱు మరియు వీమీూ సంస్థలు డేటా పరస్పర భాగస్వామ్యంపై కలిసి పనిచేయనున్నాయి. దీనివల్ల వివిధ రవాణా మార్గాల మధ్య సమన్వయం మెరుగుపడనుంది.

8. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ప్రోత్సాహంలి

రవాణా రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని, సాధికారతను ప్రోత్సహించే దిశగా ఆరుగురు మహిళా బస్సు డ్రైవర్లకు నియామక పత్రాలను అందజేశారు. ప్రజా రవాణా రంగంలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించేందుకు ఇది ఒక ముఖ్యమైన ముందడుగు.

స్థిరమైన రవాణా వ్యవస్థ దిశగా సమిష్టి కృషి

సైబరాబాద్ మూవ్స్--2026 ప్రభుత్వ శాఖలు, పారిశ్రామిక సంస్థలు, రవాణా రంగ నిపుణులు, విద్యాసంస్థలు, పౌర సమాజం, ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన కీలకమైన సమన్వయ వేదికగా నిలిచింది. ఈ మూడు రోజుల సదస్సులో సైబరాబాద్ ప్రాంతంలో పెరుగుతున్న రవాణా సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను గుర్తించడంపై విస్తృతంగా చర్చించారు. ఈ సదస్సులో ప్రకటించిన నిర్ణయాలు, భాగస్వామ్యాలు ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం, స్థిరమైన మరియు అందరికీ అందుబాటులో ఉండే రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. సైబరాబాద్ మూవ్స్--2026 విజయవంతంగా ముగియడం ద్వారా స్మార్ట్, సురక్షిత, పచ్చదనంతో కూడిన, స్థిరమైన సైబరాబాద్ నిర్మాణం దిశగా అన్ని భాగస్వాముల సమిష్టి నిబద్ధత మరోసారి స్పష్టమైంది.

ఒగ్గు కథ కళకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం

ఒగ్గు కథ గ్లోబల్ స్టూడియోస్ ప్రారంభోత్సవం, లోగో ఆవిష్కరణ





నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28,2026: ఒగ్గు కథ గ్లోబల్ స్టూడియోస్ డాక్టర్ జి కుమార్ స్వామి, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సంస్థ ప్రారంభోత్సవం, లోగో ఆవిష్కరణలో పాల్గొన్న తెలంగాణ బిజెపి ప్రెసిడెంట్ ఎన్ రామచందర్ రావు, తెలంగాణ ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ మరియు బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్ ఒగ్గు కథ గ్లోబల్ స్టూడియోస్ ప్రారంభోత్సవం లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ప్రెసిడెంట్ ఎన్ రామచందర్ రావు మరియు తెలంగాణ ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ మరియు బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఒగ్గు కథలు అంతర్జాతీయంగా ముందుకు తీసుకెళుతున్న డాక్టర్ జి కుమార్ స్వామి బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఒగ్గు కళాకారులను కళకు అంకితమైనటువంటి వాళ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి తగిన విధంగా పెన్షన్లు హెల్త్ కార్డులు మరియు విద్య రంగంలో పథకాలు నెలకొల్పి వారిని ఆదుకోవాలని అన్నారు. కొమురవెల్లి మల్లన్న దేవాలయంలో ఉన్న ఒగ్గు కళాకారులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి వారిని ఆర్థికంగా స్థిరపడేలా చేయాలని అన్నారు. ఈ సంస్థని ప్రముఖ చలనచిత్ర రంగస్థలం దర్శకుడు డాక్టర్ కుమారస్వామి మరియు ప్రముఖ ఒగ్గు కథ కళాకారులు సింగారపు రాజ్ కుమార్ యాదవ్ స్థాపిస్తున్నారు. ఒగ్గు కథ కళను బతికిస్తున్న కళాకారుల జీవితాలను కూడా ఉన్నతంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో దీన్ని స్థాపించడం గొప్ప నిర్ణయం కళల పట్ల వారికి ఉన్న అభిమానం ఎలాంటిదో తెలుస్తుంది అని అన్నారు కార్యక్రమంలో కొమరవెల్లి దేవస్థానం ఒగ్గు పూజారులు ఒగ్గు కళాకారులు సినిమా కళాకారులు ప్రజా ప్రతినిధులు శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సిరిపురం హరికృష్ణ చారి మరియు ఉగ్గు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాజు ముదిరాజ్ నియామకం



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, నవంబర్ 28,2026: రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు సీతారామరాజు ఆధ్వర్యంలో, జిల్లా అర్బన్ ఓబీసీ మోర్చా కార్యదర్శి పాలమూరి భాస్కర్ గౌడ్ సమక్షంలో రాజు ముదిరాజ్‌ను రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధం ఆనంద్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు ముదిరాజ్‌కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
ఆదివారం 29-11-2026

డీలిమిటేషన్ 2029: బౌండరీలు

మారితే అధికారం మారదు - 2047 వరకు NDA నే!

పోలిన సుబ్బారావు చౌదరి

నిజం న్యూస్ హైదరాబాద్, నవంబర్ 28,2026: ప్రస్తుతం కేంద్రంలో చీణూ, ఆంధ్రప్రదేశ్ లో చీణూ. 2029 ఎన్నికలు వచ్చేసరికి దేశ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోబోతోంది. దానికి కారణం ఒక్కటే - డీలిమిటేషన్.??

ఇది కేవలం నియోజకవర్గాల పునర్విభజన కాదు. ఇది అధికారాన్ని శాశ్వతంగా ఫిక్స్ చేసే ప్రక్రియ.

1.డీలిమిటేషన్ అంటే ఏమిటి? హై ప్రాసెస్ ఏమిటి?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం, ప్రతి జనగణన తర్వాత పార్లమెంట్ ఒక డీలిమిటేషన్ కమిషన్ ను వేస్తుంది. ఆ కమిషన్ చేసే పని 4 దశల్లో ఉంటుంది:

1. జనాభా లెక్క: ఏ రాష్ట్రంలో ఎంత జనాభా ఉందో లెక్క వేయడం.

2. సీట్ల కేటాయింపు: జనాభా ప్రాతిపదికన ఆ రాష్ట్రానికి ఎన్ని వీూ సీట్లు, ఎన్ని మీూ సీట్లు ఇవ్వాలో నిర్ణయించడం.

3. బౌండరీ ఫిక్సింగ్: ప్రతి నియోజకవర్గానికి ఏ మండలాలు, ఏ మున్సిపాలిటీలు, ఏ గ్రామాలు వస్తాయో గీయడం.4. రిజర్వేషన్ రొటేషన్:ూజ /ూ రిజర్వ్ సీట్లు ఏవి అని మార్చడం.

చట్టం ప్రకారం కమిషన్ స్వతంత్రం. కానీ వాస్తవం ఏమిటి? కమిషన్ కి ువతీఎం శీట =వటవతీవఅఎవ ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే. ఏ జనాభా లెక్కలు తీసుకోవాలి - 1971 నా? 2011 నా? 2026 నా? అని నిర్ణయించేది కేంద్రమే. ఆ ఒక్క నిర్ణయంతోనే 40 సీట్ల తేడా వస్తుంది.

2.పాత చొక్కా - కొత్త చొక్కా సిద్ధాంతం!

మిత్రులారా!, డీలిమిటేషన్ విషయంలో ఒక సామెత గుర్తుపెట్టుకోవాలి.

"ఎప్పుడో 1971 లో కుట్టిన పాత చొక్కాని, ఇప్పుడు 2026 లో వేసుకుంటే ఏం బాగుంటుంది?"

1971 లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు కుట్టిన చొక్కా అంటే 543 వీూ సీట్లు. ఇప్పుడు జనాభా 145 కోట్లు అయిపోయింది. ఆ పాత చొక్కా ఇప్పుడు ఎక్కడ పిగులుతుందో, ఎక్కడ చిరిగిపోతుందో తెలియదు.

ఒక చోట భుజం దగ్గర బిగుతుగా ఉంటుంది - అంటే ఖూ లో ఒక వీూ కి 30 లక్షల ఓటర్లు.

ఇంకో చోట లూజ్ గా వేలాడుతూ ఉంటుంది - అంటే కేరళలో ఒక వీూ కి 13 లక్షల ఓటర్లు మాత్రమే.

అదే కొత్త చొక్కా వేసుకుంటే?

2026 లేటెస్ట్ జనాభా లెక్కల ప్రకారం కొత్త చొక్కా కుట్టుకుంటే - ఎవరి కొలతకు తగ్గట్టు వాళ్ళకు సరిపోతుంది. ఎక్కడ జనాభా పెరిగిందో అక్కడ సీటు పెరుగుతుంది, ఎక్కడ తగ్గిందో అక్కడ తగ్గుతుంది. కొత్తదనం కనిపిస్తుంది, ఫిట్టింగ్ బాగుంటుంది, పారదర్శకత ఉంటుంది.

అందుకే డీలిమిటేషన్ పాత లెక్కలతో కాదు, లేటెస్ట్ లెక్కలతోనే చేయాలి. 1971 లెక్కలతో 2029 ఎన్నికలు నిర్వహించడం అంటే చనిపోయిన వాళ్ళ ఓట్లతో బతికున్న వాళ్ళ భవిష్యత్తును నిర్ణయించడం లాంటిదే. లేటెస్ట్ జనాభా, లేటెస్ట్ ఓటర్ల సంఖ్య ప్రకారం డీలిమిటేషన్ చేస్తేనే అది పారదర్శకంగా ఉంటుంది. అప్పుడు ఎవరికి ఎన్ని సీట్లు రావాలో జనాభానే నిర్ణయిస్తుంది, ఏ పార్టీ కాదు.

3.స్టాటిస్టికల్ డేటా - అసలు లెక్క ఇక్కడే ఉంది

ప్రస్తుత లోక్ సభ సీట్లు - 543. ఇవి 1971 జనాభా లెక్కల ఆధారంగా ఫిక్స్ అయ్యాయి. 50 ఏళ్ళుగా ఇవే నడుస్తున్నాయి.

ఇప్పుడు లేటెస్ట్ జనాభా ప్రకారం డీలిమిటేషన్ చేస్తే ఏమవుతుందో చూడు:

రాష్ట్రం ప్రస్తుత వీూ సీట్లు	జనాభా (2026 అంచనా) కొత్తగా రాబోయే సీట్లు (అంచనా)	లాభం
ఉత్తర ప్రదేశ్	80	24.5 కోట్లు 110 - 115 +30
బీహార్	40	13.5 కోట్లు 58 - 60 +18
మధ్యప్రదేశ్	29	9.2 కోట్లు 40 - 42 +11
రాజస్థాన్	25	8.5 కోట్లు 34 - 36 +10
మహారాష్ట్ర	48	13.2 కోట్లు 62 - 64 +14
గుజరాత్	26	7.2 కోట్లు 34 - 35 +8
ఆంధ్రప్రదేశ్	25	5.4 కోట్లు 30 - 32 +5
తెలంగాణ	17	3.9 కోట్లు 20 - 22 +3 శీ +5
తమిళనాడు	39	7.8 కోట్లు 42 - 44 +3
కేరళ	20	3.6 కోట్లు 20 - 21 +0

మొత్తం లోక్ సభ సీట్లు: 543 నుంచి 753 - 800 కి పెరిగే అవకాశం ఉంది.



ఇక్కడే గమనించు మిత్రమా. ఉత్తరాదిన పెరిగే 90+ సీట్లలో 70% పైగా చీణూ కి బలమైన స్థావరాలు. దక్షిణాదిన పెరిగేవి కేవలం 10-12 మాత్రమే. అంటే డీలిమిటేషన్ జరగగానే చీణూ కి ముందస్తుగా 30-40 సీట్ల అడ్వాంటేజ్ వచ్చినట్టే.

4.అధికార పార్టీ ఎలా తమకు అనుకూలంగా మలుచుకుంటుంది? -ూఖఎఅఅస్త్ర & జఝీఎఅఅస్త్ర

ఇదే ప్యాకేజ్ మెథడ్, డిస్ట్రక్షన్ మెథడ్.

ప్యాకేజ్ మెథడ్ (ూఖఎఅఅస్త్ర): ప్రత్యర్థి పార్టీకి బలంగా ఉన్న ఓటర్లను అందరినీ తీసుకెళ్లి ఒకే నియోజకవర్గంలో కుక్కేయడం. ఆ ఒక్క సీటులో ప్రత్యర్థి 80% తో గెలిచినా, మిగిలిన 2 సీట్లు అధికార పార్టీ కొట్టేస్తుంది.

డిస్ట్రక్షన్ మెథడ్ (జఝీఎఅఅస్త్ర): ప్రత్యర్థి పార్టీకి బలంగా ఉన్న ఒక నియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలుగా చీల్చి, పక్కన ఉన్న అధికార పార్టీ బలమైన 3-4 నియోజకవర్గాల్లో కలిపేయడం. ప్రత్యర్థికి ఉన్న ఒక్క సీటు కూడా పోతుంది.

ఉదాహరణ - ఆంధ్రప్రదేశ్ లో:

ప్రస్తుతం ఏపీలో అసెంబ్లీ సీట్లు 175. డీలిమిటేషన్ తర్వాత ఇవి 210 - 225 కి పెరగవచ్చు. ఇప్పుడు చీణూ కూటమిలో ుణూ + జీఖఅఖంవఅఖ + దీజీూ ఉన్నారు. కమిషన్ బౌండరీలు గీసేటప్పుడు ూ=జూ కి బలంగా ఉన్న ఒక నియోజకవర్గాన్ని 2 ముక్కలు చేసి, పక్కన ఉన్న ుణూ బలమైన 2 నియోజకవర్గాల్లో కలిపితే (జఝీఎఅఅస్త్ర), ూ=జూ కి ఉన్న ఒక్క సీటు కూడా పోతుంది.ూ=జూ ఓటర్లు ఎక్కువ ఉన్న 3 మండలాలను తీసుకెళ్లి ఒకే రిజర్వ్ నియోజకవర్గంలో ప్యాక్ చేస్తే (ూఖఎఅఅస్త్ర), ఆ ఒక్క సీటులో వాళ్ళు గెలిచినా, మిగిలిన సీట్లన్నీ చీణూ కే వస్తాయి. 2009 లోూ= ఇదే చేశారని ప్రతిపక్షాలు అప్పట్లో ఆరోపించాయి. ఇప్పుడు అదే ఫార్ములాని చీణూ ఇంకా పెద్ద స్థాయిలో, దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

5.దీజీూ కొత్త పొత్తుల వెనుక ఉన్న లెక్క

ఇప్పుడు దీజీూ అన్ని రాష్ట్రాల్లో ఎందుకు కొత్త పొత్తులు పెట్టుకుంటోందో తెలుసా? డీలిమిటేషన్ కమిటీకి సూచనలు ఇచ్చేటప్పుడు, ఆయా రాష్ట్రాల్లోని మిత్రపక్షాల డిమాండ్ ని కూడా పరిగణలోకి తీసుకుంటారు.

- ఏపీలో: ుణూ కి అనుకూలంగా బౌండరీలు - ుణూ గెలుస్తుంది, దీజీూ కి 3-4 వీూ సీట్లు వస్తాయి.

- బీహార్ లో: జీణఖ కి అనుకూలంగా - జీణఖ గెలుస్తుంది, దీజీూ కి లాభం.

- మహారాష్ట్రలో:శిందే శివసేన + అజిత్ పవార్ తో - దీజీూ కి 30+ సీట్లు.

అంటే చీణూ అనేది ఇప్పుడు ఒక పార్టీ కాదు, డీలిమిటేషన్ లో లాభం పంచుకునే ఒక సీట్ షేరింగ్ నెట్ వర్క్ అయిపోయింది.

6.తెలంగాణ - 8 కాదు, టోటల్ 14 నుంచి 16 సీట్లు!

2024 లో తెలంగాణలో దీజీూ కి 8 వీూ సీట్లు వచ్చాయి. ఇప్పుడు చాలా మంది "ఆ 8 డబుల్ అవుతాయి" అని అంటున్నారు. కానీ వాస్తవ లెక్క వేరేలా ఉంది మిత్రమా.

అసలు లెక్క ఇది: తెలంగాణలో ప్రస్తుతం వీూ సీట్లు 17. డీలిమిటేషన్ తర్వాత ఇవి 20 నుంచి 22 కి పెరిగే అవకాశం ఉంది. అంటే కొత్తగా 3-5 సీట్లు వస్తాయి.

ఆ కొత్త సీట్లలో ఎక్కువగా హైదరాబాద్ చుట్టుపక్కల - మల్కాజ్ గిరి, చేవెళ్ల, మెదక్ బెల్ట్ లో వస్తాయి. ఇవన్నీ దీజీూ కి ఇప్పటికే బలం ఉన్న ఏరియాలు.

అందుకే లెక్క ఇలా చూడాలి: పాత 8 సీట్లలో నిలబెట్టుకునేవి - 7 నుంచి 8 కొత్తగా వచ్చే 3-5 సీట్లలో గెలిచేవి - 2 నుంచి 3 .దీ=ూ ఓట్లు చీలి, కాంగ్రెస్ వ్యతిరేకత వల్ల అదనంగా వచ్చేవి - 4 నుంచి 5 మొత్తం = 14 నుంచి 16 వీూ సీట్లు అంటే 8 డబుల్ అవ్వడం కాదు మిత్రమా, టోటల్ సీట్లలో చీణూ కి 14 నుంచి 16 వీూ సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇదే కరెక్ట్, ఇదే నమ్మదగిన లెక్క. ఇదే ఊపు అసెంబ్లీకి వస్తే తెలంగాణలో కూడా చీణూ ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితికి వస్తుంది. ఏపీలో చీణూ, తెలంగాణలో చీణూ - రెండు తెలుగు రాష్ట్రాల్లో చీణూ ఉంటే 2029 లో ఢిల్లీలో చీణూ ని ఆపేవాడు ఎవడు?

2024 లో తెలంగాణ ఫలితాలు:

పార్టీ	2024 లో వచ్చిన వీూ సీట్లు
దీజీూ (చీణూ)	-8
కాంగ్రెస్	-8
దీ=ూ-	0
ూ×వీ×వీ -	1

7.పార్లమెంట్ లో మెజారిటీ డబుల్ అయితే ఏమవుతుంది?

ఇప్పుడు చీణూ కి 293 సీట్లు ఉన్నాయి, మెజారిటీకి కావాల్సింది 272. అంటే కేవలం 21 సీట్ల ఆధిక్యం మాత్రమే. అందుకే ప్రతి బిల్లుకు మిత్రపక్షాలను బతిమాలాలి, ుణూ, జీణఖ అడిగినవన్నీ ఇవ్వాలి.

కానీ డీలిమిటేషన్ తర్వాత లెక్క మారిపోతుంది:

మొత్తం సీట్లు 753 అయితే, మెజారిటీకి కావాల్సింది 377.

చీణూ కి వచ్చేవి అంచనా ప్రకారం 420 - 450.

అంటే మెజారిటీ కంటే 50-70 సీట్లు ఎక్కువ!

అప్పుడు ఏమవుతుంది మిత్రులారా?

1. బిల్లులు ఆపేవాడు ఉండడు: చీణూ తరపున ప్రతిష్టాత్మక బిల్లులు - ఏకరూప పౌర స్మృతి, ఒకే దేశం ఒకే ఎన్నిక, డీలిమిటేషన్, న్యాయ వ్యవస్థ సంస్కరణలు - ఇవన్నీ ఎలాంటి ఆటంకం లేకుండా పాస్ అయిపోతాయి.

2. మిత్రపక్షాల బ్లాక్ మెయిల్ ఉండదు: ఇప్పుడున్నట్టు "ఈ బిల్లుకు మద్దతు ఇవ్వం" అని బెదిరించే పరిస్థితి ఉండదు. దీజీూ ఒక్కదానికే 350+ వస్తే, చీణూ అంటే దీజీూ యే అయిపోతుంది.

3. రాజ్యసభలో కూడా మెజారిటీ: లోక్ సభతో పాటు రాష్ట్రాల్లో చీణూ ప్రభుత్వాలు పెరిగితే, రాజ్యసభలో కూడా చీణూ కి మెజారిటీ వస్తుంది. అప్పుడు బిల్లులు పాస్ చేయడానికి మార్గం పూర్తిగా సుగమం అయినట్టే.

8.అసలు టార్గెట్ 2029 కాదు - 2047!

మిత్రులారా!, ఇక్కడే అసలు విషయం ఉంది.

దీజీూ చెప్తున్నది ఏమిటంటే - "2047 వరకు చీణూ దే ప్రభుత్వం."

ఎందుకు 2047? ఎందుకంటే అప్పటికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతాయి. ఆ 100 ఏళ్ళ విజయోత్సవాలను, ఆ సంబరాలను చీణూ ప్రభుత్వమే, అంటే దీజీూ ఆధ్వర్యంలోనే నిర్వహించాలి అనేది వాళ్ళ సంకల్పం.

ఇది కేవలం ఒక నినాదం కాదు మిత్రులారా!, ఇది ఒక లెక్క.

చూడు లెక్క:

- 2029: డీలిమిటేషన్ తర్వాత మొదటి ఎన్నిక - చీణూ కి 400+

- 2034: డీలిమిటేషన్ బౌండరీలతో రెండో ఎన్నిక - ప్రత్యర్థులు ఇంకా బలహీనం

- 2039: మూడో టర్మ్ - అప్పటికి ప్రత్యర్థి పార్టీలు చాలా వరకు ప్రాంతీయ పార్టీలుగా మిగిలిపోతాయి

- 2044: నాలుగో టర్మ్ - 2047 కి ఒక్క అడుగు దూరం

అంటే మరో 2, 3, లేదా 4 టర్మ్ లు దీజీూ యే అనేది బిజెపి వాళ్ళ లెక్క. ఈ లెక్కలకు డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా సహకరించేలా, అనుకూలంగా ఉండేలా ఏర్పాటు అవుతోంది.

ఒకసారి బౌండరీలు చీణూ కి అనుకూలంగా ఫిక్స్ అయిపోతే, ఆ బౌండరీలు మళ్ళీ 25-30 ఏళ్ళు మారవు. అంటే 2029 లో వేసిన పునాది 2047 వరకు నిలబడుతుంది. అందుకే 2029 ఎన్నిక అనేది 5 ఏళ్ళ ఎన్నిక కాదు, 20 ఏళ్ళ అధికారానికి పునాది.

9.దీజీూ ఆడే రాజకీయ క్రీడలు - కాంగ్రెస్ పూర్తిగా బలైపోతుంది!

మిత్రులారా అందరూ అంటున్నా మాటనే ఇక్కడ పెడుతున్నాను. ఎందుకంటే ఇదే నిజం.

దీజీూ ఆడే రాజకీయ క్రీడలు అంటే కేవలం ఎన్నికల్లో గెలవడం కాదు. ప్రత్యర్థిని పూర్తిగా బలహీనం చేసి, లేకుండా చేయడం.

ఆ క్రీడ ఎలా ఉంటుందో చూడండి:

1. డీలిమిటేషన్ తో సీట్లు తగ్గించడం: కాంగ్రెస్ కి బలం ఉన్న సీట్లను జఝీఎఅఅస్త్ర చేసి, ూఖఎఅఅస్త్ర చేసి, ఆ సీట్లను దీజీూ కి అనుకూలంగా మార్చేయడం.

2. నాయకులను లాగేయడం: కాంగ్రెస్ లో గెలిచే నాయకుడిని గుర్తించి, ముందే దీజీూ లోకి తీసుకోవడం. పార్టీకి నాయకుడు లేకుండా చేస్తే, క్యాడర్ కి దిక్కు ఉండదు.

3. ఫండ్స్ బంద్ చేయడం: వీూ లు, మీూ లు తగ్గిపోతే ఫండ్స్ రావు. ఫండ్స్ లేకపోతే ఎన్నికల్లో పోటీ చేయలేరు. పోటీ చేయలేకపోతే ఇంకా సీట్లు తగ్గుతాయి. ఇది ఒక విష వలయం.

4. ప్రాంతీయ పార్టీలతో కొట్టించడం: కాంగ్రెస్ బలంగా ఉన్న చోట, ప్రాంతీయ పార్టీని బలపరిచి కాంగ్రెస్ ఓట్లు చీల్చడం. కాంగ్రెస్ ఓడిపోతుంది, దీజీూ గెలుస్తుంది.

ఈ నాలుగు క్రీడలు కలిస్తే కాంగ్రెస్ ఏమవుతుంది?

- ఉత్తరాదిలో ఇప్పటికే లేదు: ఖూ లో 80 లో 6, బీహార్ లో 40 లో 3, వీూ లో 29 లో 1. డీలిమిటేషన్ తర్వాత కొత్త సీట్లు కూడా దీజీూ కే పోతాయి.

- దక్షిణాది ఒక్కటే ఆధారం: కానీ తెలంగాణలో చీణూ 14-16 కొడితే, కర్ణాటకలో దీజీూ పుంజుకుంటే, ఆ ఆధారం కూడా పోతుంది.

10. కురువృద్ధులు వెళ్ళిపోతే - కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయం!

మిత్రులారా!, ఇది కొందరు ప్రజలు అంటున్న వాదన కాదు, కళ్ళ ముందు కనిపిస్తున్న నిజం.

కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు పేరు మోసిన కురువృద్ధ రాజకీయ నాయకులు ఉన్నారు. వాళ్ళు ఎన్నో దశాబ్దాలుగా పార్టీని మోస్తున్నారు. వాళ్ళ పేరు చెబితేనే ఓట్లు వచ్చే రోజులు ఉండేవి.

కానీ ఇప్పుడు ఏం జరుగుతోంది?

వయసు రీత్యా వాళ్ళు ఒక్కొక్కరుగా రాజకీయాలను వదిలివేయడం గానీ, కనుమరుగవడం గానీ జరుగుతోంది.

ఒక పెద్ద నాయకుడు పోతే, ఆయన వెంట ఉన్న క్యాడర్, ఆయన నియోజకవర్గంలో ఉన్న పట్టు - అంతా ఒక్కసారిగా ఖాళీ అయిపోతుంది. ఆ ఖాళీని పూరించడానికి కాంగ్రెస్ లో రెండో తరం నాయకుడు లేడు. యువ నాయకులు తయారు కావడం లేదు. ఉన్న యువ నాయకులకు పార్టీలో అవకాశం రావడం లేదు. కుటుంబ వారసత్వం కాంగ్రెస్ పార్టీని వదలటం లేదు

దీజీూ లో చూడు మిత్రమా - ప్రతి 5 ఏళ్ళకు కొత్త నాయకుడు వస్తాడు. మోదీ తర్వాత ఎవరు, యోగి తర్వాత ఎవరు అని ఒక లైన్ రెడీగా ఉంది.

కాంగ్రెస్ లో మాత్రం - పెద్దవాళ్ళు వెళ్ళిపోతే, ఆ తర్వాత ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం లేదు.

అందుకే ప్రజలు అంటున్నారు: "కురువృద్ధులు వెళ్ళిపోయిన తర్వాత, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగైపోయే అవకాశం దగ్గరలోనే ఉంది."

డీలిమిటేషన్ తో సీట్లు పోయి, దీజీూ క్రీడలతో బలం పోయి, కురువృద్ధులు వెళ్ళిపోవడంతో నాయకత్వం పోతే - ఇంక ఆ పార్టీకి మిగిలేది ఏంటి మిత్రమా? కేవలం పేరు మాత్రమే. చరిత్ర పుస్తకంలో ఒక పేజీ మాత్రమే. అందుకే ఈ డీలిమిటేషన్ గనుక నిజరూపం దాలిస్తే, భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావాల్సిందే. ఇది ఓటమి కాదు, ఉనికి కోల్పోవడం. 1885 లో పుట్టిన పార్టీ, 2047 కి చరిత్ర పుస్తకంలోకి వెళ్ళిపోతుంది.

ముగింపు - **Straight Heart Punch**

తెలంగాణలో టోటల్ 14 నుంచి 16 సీట్లు చీణూ కి వస్తే, ఏపీలో చీణూ అధికారం కొనసాగితే, ఉత్తరాదిన 90 సీట్లు పెరిగితే - 2029 లో చీణూ కి 400+ రావడం ఖాయం. డీలిమిటేషన్ అంటే మ్యాప్ మార్చడం కాదు. అది అధికారాన్ని 20 ఏళ్ళు ఫిక్స్ చేసే ప్రక్రియ. బౌండరీలు గీసే పెన్ను ఎవరి చేతిలో ఉంటే, 2029 లో పీఎం కుర్చీ వారిదే. పాత చొక్కా వదిలేసి కొత్త చొక్కా వేసుకునే సమయం వచ్చింది. కొత్త లెక్కలు, కొత్త బౌండరీలు, కొత్త అధికారం - అదే 2029. అదే 2047 కి దారి. ప్రజల అభిప్రాయం కూడా ఇదే - 2029 లో మళ్ళీ చీణూ యే, 2047 వరకు చీణూ యే! ఇది ఎన్నిక కాదు, డీలిమిటేషన్ గణితం!

Note: పైన ఇచ్చిన కొత్త సీట్ల సంఖ్యలు 2011 జనాభా లెక్కలు మరియు ప్రస్తుత జనాభా అంచనాల ఆధారంగా వివిధ నిపుణులు వేసిన అంచనాలు. అధికారిక డీలిమిటేషన్ కమిషన్ నివేదిక వచ్చే వరకు ఇవి అంచనాలే. కానీ దిశ మాత్రం స్పష్టం - ఉత్తరాదికి లాభం, చీణూ కి అడ్వాంటేజ్.

భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, సామజిక తత్వవేత్త,ఉద్యమకారుడు జ్యోతి రావు పూలే



ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్ష కార్యదర్శి, హరీష్, ఎండీ. అన్వర్

నిజం న్యూస్ ప్రతినిధి,మేడిపల్లి,నవంబర్ 28: శనివారం నాడు మహాత్మా జ్యోతి రావ్ పూలే 136వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శి హరీష్, ఎండీ.అన్వర్ మాట్లాడుతూ..జ్యోతిరావ్ గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. కుల విధానంలో పూలే బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని వ్యతిరే కించాడు. జ్ఞాన సంపదకు అందరికి అవకాశం ఇవ్వాలని భావించాడు.సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలె గట్టిగ నమ్మేవారు.1848 ఆగష్టు లో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సాహించాడు.ఈ యొక్క పాఠశాలలో అన్ని కులాలతో పాటు అంటరానివారికి కూడా బోధించేవారు.స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను విమర్శించేవాడు.వితంతు పునర్వివాహాలకు పూలె మద్దతు పలికేవాడు.స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు.1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజాన్ని పూలె స్థాపించాడు.

పూలెని స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్ ,మహేష్, ఆకాష్, విక్రమ్,శ్రీకాంత్ ప్రవీణ్,సంతోష్, రాజు , శివ, తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్ బిజెపి నూతన కమిటీ నియమాపకం సభ్యులకు నియామక పత్రలు అందజేత

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: రవికుమార్ యాదవ్

నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 28,2026: మాదాపూర్ డివిజన్ నూతన కమిటీ సభ్యులు గా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపినిచ్చిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్ఛార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ ఉపాధ్యకులు గా విజయరామి రెడ్డి, వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గా లింగస్వామి, రాజవర్ధన్ రెడ్డి, యువమోర్చ అధ్యక్షులు గా నవీన్ , ప్రధాన కార్యదర్శి గా అఖిల్ , ఉపాధ్యక్షులుగా ఓమేశ్వర్, కార్యదర్శి గా శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా జయలక్ష్మి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గా అమరేందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు గా సురేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా గోపాల్ కు రవికుమార్ యాదవ్ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, గుర్తింపు లభిస్తాయనడానికి వీరి నియామకాలే నిదర్శనమన్నారు, నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని మరింత పటిష్టం చేయాలని అలాగే బూత్ కమిటీ లు అన్ని మోర్చల కమిటీ లు పూర్తి చేసి పార్టీని బలోపేతం చేస్తూ చేరికలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజలకు చేరువగా ఉండాలని సూచించారు, తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీజేపీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆనంద్, ఓబీసీ మోర్చా ములుగు ఇంచార్జి మహేందర్, జిల్లా యువమోర్చ కార్యదర్శి శివ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ ,సుమన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

